# మారుతోన్న సమాజంలో క్రొత్త కోణం

తన చెవులను తను నమ్మలేకపోయింది నీరజ. దిగ్భ్రాంతితో అలా చూస్తూ కూర్చుంది.

ఇబ్బందిగా కదిలాడు శంకర్.

"ఎలా అయిపోయావ్ చూశావా! అందుకే ఈ ప్రస్తావన నీముందు తేవటానికి ఇన్నాళ్ళు సంకోచించాను. నాకు తెలుసు ఏ విధంగాను నీకు తగినవాడిని కానని. సరే! ఏమీ అనుకోకు! వస్తా!"

లేవబోయిన శంకర్‌ను చూసి తత్తరపాటుతో "వెళ్ళకు! వెళ్ళకు!" అంది నీరజ.

అలాంటిది ముందే ఊహించినవాడిలా నిమిత్తంగా చూస్తూ చిరునవ్వుతో "వెళ్ళాలన్నా నిన్నువదిలి వెళ్ళటానికి కాళ్ళు రావటంలేదు" అన్నాడు.

నీరజ తెల్లని ముఖం సిగ్గుతో మరింత ఎర్రబడింది. అది గమనించిన శంకర్ చిరునవ్వు మరింత సాగింది. "కానీకానీ నేను ....నువ్వు...." ఆగిపోయింది నీరజ.

"ఏమిటినీరజా! మనసులో ఏదీ పెట్టుకోకు! నిస్సంకోచంగా అడుగు! మన మధ్య ఏ అరమరికలు ఉండకూడదు."

ముందుకు వంగి చనువుగా, ఆప్యాయంగా అన్నాడు శంకర్.

ఆ ప్రేమపూరితమైన కంఠస్వరానికి కరిగిపోయింది నీరజ.

సంకోచిస్తూ అంది.

"నేను నీ కంటే పెద్దదాన్నేమో!"

గట్టిగా నవ్వాడు శంకర్.

బిత్తరపోయి చూసిందినీరజ.

"నిన్నుగురించి నా అంచనా మాటికి మారుపాళ్ళు నిజమని ఋజువు చేసావు నీరజా!"

"ఏమిటి నన్నుగురించి నీ అంచనా"

"అమాయకురాలివనీ — కల్లకపటం ఎరుగనిదానివని— లోకంపోకడ తెలియనిదానివనీ ఈరోజుల్లో ఆడవాళ్ళంతా తమ వయస్సుకు అయిదో, పదో తగ్గించి తమంత చిన్నవాళ్ళు లేరని మనసారా నమ్మి నాలుగుపదులు దాటాక కూడా కన్నెపిల్లలా సింగారించుకు తిరుగుతోంటే నువ్వేమో పెద్దదానినని చెప్పుకొంటున్నావు! అందులోనూ. కాబోయే.... అబ్బా! భర్తతో!" ఆ మాట వినగానే అందులోనూ శంకర్ నోట వినగానే నీరజనిలువెల్లా పులకించి పోయింది.

ఆ పులకింత శంకర్‌కు స్పష్టంగా కనిపించింది—

"నాకు సంతే!"

ఒప్పుకోకతప్పని భయంకరసత్యాన్ని చెప్పుకుంటున్నట్లు అందినీరజ కొంత లోగొంతుతో.

ఉత్సాహంగా నవ్వాడు శంకర్—

"అంతేనా! నాకుముప్పై! పదేళ్ళగా మరి!"

"ముప్పయ్యేనా!" దిగాలుగా అంది.

"ఏం! ఇంకా పెద్దవాడిలా కనిపిస్తున్నానా!"

"అహా! అదికాదు! ఆ మాటకొస్తే ఇంకా చిన్నవాడిలాగే కనిపిస్తున్నావు అందుకనే...."

"దానిదేముంది! పెళ్ళికొడుకు కంటె పెళ్ళికూతురే పెద్దదయిన చరిత్ర ప్రసిద్ధమయిన వివాహాలెన్నో ఉన్నాయి అయినా నువ్వుమాత్రం నాకంటె పెద్దదానిలా ఉన్నావా! పాతికేళ్ళంటే నమ్మేలా ఉన్నావు"

"నిజంగానా!"

ఏనాడూ తన అందాన్నిగురించి అధికంగా అంచనా వేసుకునే అలవాటు లేకపోయినా ఆ క్షణానికిలొంగిపోయినట్లుగా అడిగేసింది నీరజ,

మూడువంతులు నెరిసిన ఆమె జుట్టూ, కొద్దిగా ముడతలుపడి జారినచెక్కిళ్ళూ, కాంతితరిగిన కళ్ళూ పరిశీలనగా చూస్తూ "నిజంగా! ఒట్టు పెట్టమంటావా!" అంటూ నీరజ ముంజచెయ్యి తనచేతిలోకి తీసుకున్నాడు!

ఆ స్పర్శఎంత ఆనందం కలిగించినా చటుక్కున వెనక్కిలాక్కుంది నీరజ.

"అయామ్ సారీ!"

"ఫరవాలేదు. కానీనేనునలుపు!"

"లోకో భిన్నరుచిః అన్నారు. నాకు నలుపంటేనే ఇష్టం. అదీగాక అందం చూసేవారికళ్ళలో ఉంటుంది. నామటుకు నాకు మనసునుబట్టి ముఖంలో అందం కనిపిస్తుంది, నీ నిర్మలమైన స్వభావమూ ఉదాత్తమయిన మనసూ అర్థం చేసుకున్నాక నీ ముఖం ఎంతో అందంగా కనిపిస్తోంది"

ఈ సమాధానానికి తృప్తిగా నిట్టూర్చింది నీరజ

"నువ్వు రంభలా ఉంటావు" అని శంకర్ అనిఉంటే మానవ నైజాన్నిబట్టి ఆనందించలేకపోయినా నమ్మగలిగేది కాదు.

★ శ్రీమతి పి. ఆనందారామం ★

నీరజ మూర్ఖురాలుగాదని శంకర్‌కు తెలుసు. "నేను ఎంతో సంకోచించి నీ దగ్గర పెళ్ళిప్రస్తావన తెచ్చాను. ఇంకా ఉద్యోగంలో స్థిరపడని నేను పెళ్ళి ప్రస్తావన చేయలేకపోయాను. నెనన ఉద్యోగానికేముందిలే, బి.ఏ. పాసయిన వాళ్ళు ఇవాళ కాకపోతే రేపయినా ఉద్యోగం దొరుకుతుంది. ముందు నీమనసు తెలుసుకుంటే ఉద్యోగం దొరికాకే పెళ్ళి చేసుకోవచ్చు!"

"ఉద్యోగం దొరికేవరకూ ఆగటం దేనికీ? నీకు ఉద్యోగం లేకపోతే మనం బ్రతకలేమా? మనం...."

తొందరపడి అనేసి నాలుక కరచుకొని ఆగిపోయింది నీరజ.

"ఆ అవకాశం వదులుకోకుండా వెంటనే అందుకున్నాడు శంకర్.

"నీయిష్టం నీరజా! నా మటుకు నిన్నువిడిచి ఉండటం దుర్భరమయిపోతోంది."

గుండె ఝల్లుమనేలా నవ్వాడు శంకర్.

అతను వెళ్ళిపోయాక ఆ నవ్వును చాలా సేపటివరకూ మరిచిపోలేకపోయింది.

నిలువుటద్దంముందు నిలుచుని తనను తాను చూసుకున్న నీరజ మనసు బాధగా మూలిగింది.

సన్నని నలుపు....ముఖంలో అంతగా కళకాంతులు లేవు. కొద్దిగా తెలివి కనిపిస్తుందంతే. పోనీ అంగ సౌష్టవమైనా వుందా అంటే అదీ లేదు. పొట్టి - పెద్ద లావు కాకపోయినా నాజూకు అనడానికి వీల్లేదు. పొట్టదగ్గర ముడతలు. నడుం సన్నం కాదు. చిందుదనం ఏ కోశానా లేదు.

తనను ప్రేమిస్తున్నాడా శంకర్? అందంతో, ఆరోగ్యంతో, కళకళలాడే శంకర్! నిజమేనా?

శంకర్ చెయ్యివేసిన తన చెయ్యి చూసుకుంది. నిరాశను త్రోసుకుంటూ చిరునవ్వు వచ్చింది.

ఇన్నాళ్ళకు తనకూ బ్రతుకు పండబోతోంది. తనూ ఒక ఇంటి ఇల్లాలు కాబోతుంది. తనకూ చిన్నారి పొన్నారి చిట్టిపాపలు కలుగుతారు

సిగ్గుతో, ఆనందంతో శరీరం గగుర్పొడిచింది! మామూలు మధ్యతరగతి కుటుంబంలో పుట్టింది నీరజ. అతిసామాన్యమైన అందచందాలు! రూపమూ లేక కట్నమూ ఇవ్వలేని నీరజ పాణిగ్రహించటానికి సహజంగానే ఎవరూ ముందుకు రాలేదు. నీరజకు భగవంతుడు రూపమివ్వలేదు. కాని తెలివి ఇచ్చాడు, తన దురదృష్టానికి కుమిలిపోకుండా తన దృష్టినంతా చదువు మీదే కేంద్రీకరించి ఎప్పుడూ ఫస్టుక్లాసులోనే పాసయ్యేది. మామూలుగుమస్తాగా చేరి ప్రైవేట్‌గా పరీక్షలు పాసయి ఆఫీసర్ కాగలిగింది. పెళ్ళి ఆశ సంపూర్ణంగా వదులుకొని తన దృష్టినంతా ఆఫీసు పనిమీదే కేంద్రీకరించి చాలా మంచి ఆఫీసర్ అని పేరు తెచ్చుకుంది ....అలాంటిది ఈనాడు...."

మరొక్కసారి అద్దంలో చూసుకుంది నీరజ. ఏదో అసంతృప్తి తోచింది.

అప్పటికప్పుడు బజారునుంచి టై తెప్పించి జాకెట్టు సన్నగా చె చేసుకుంది. బట్టల బీరువా తెరిచింది. అన్నీ మామూలు నేత చీరలు. విసుగ్గా బీరువా మూసి 'అప్పటికప్పుడు' బజారుకెళ్ళి షిఫాన్ నైలాన్ చీర - వెండి పువ్వులు కట్టింది కొనుక్కుంది. నగల షాపుకు వెళ్ళి ఆ చీరకు మాచ్ అయ్యే నెక్లెస్ కొనుక్కుంది. శ్రద్ధగా అలంకరించుకొంది.

అద్దంలో ప్రతిబింబం నీరజను చూసి నవ్వి "నువ్వు అంతమైనదానివే" అంది.

నీరజను చూసి ఎంతో ఆశ్చర్యపోయాడు శంకర్! పైకిలేచిన కనుబొమల క్రింద కళ్ళు నవ్వాయి.

"ఎంత అందంగా వున్నావు నీరజా! ఇన్నాళ్ళూ ఈ అందమంతా ఎక్కడ దాచావు?" అన్నాడు.

"పోదూ!" అంది వయ్యారంగా ....

ఆ వయ్యారాన్ని చూసి ఈలవేశాడు శంకర్..

"ఇలా అల్లరి చేశావంటేనా!" కర్త


*With best compliments from*

Peone ; 226

**The Crustal Ice &**
**Minarva Aerated Water Works**

***Laxmipur : : WARANGAL-2*** (A.P.)

**BAR & RESTAURANT**

అధునిక సౌకర్యములతో, ఆహ్లాదకర వాతావరణంలో

బార్ & రెస్టారెంట్

నితో బెదిరించింది నీరజ.

"అయ్యో! ఏం చేసావేమిటి!" ఒక్క అడుగు ముందుకు వేసాడు శంకర్.

వింతంగా భయపడింది నీరజ.

"నీకు పుణ్యముంటుంది ఇంకా ముందుకు రాకు! నాకేం తెలియదు."

"పాపం! ఏం తెలియదేం!" బుగ్గ మెలిపెట్టాడు శంకర్!

ఆ చిలిపిచేష్ట ఆనందం కలిగించినా, ఎంతటి ఆనందంలోనూ వివేకం మేల్కొంది.

"ప్లీజ్ శంకర్! పెళ్ళయ్యేవరకూ.."

ప్రాధేయపూర్వకంగా అంది నీరజ.

"ఆల్ రైట్! దేవిగారి ఆజ్ఞ ఏదైనా సినిమాకు వెళ్దామా?"

"సినిమాకా!"

సంకోచిస్తూ అంది నీరజ.

"ఇంత అందంగా అలంకరించుకుని ఇంట్లో కూర్చుంటావా?"

"నా అలంకరణ నువ్వు చూస్తే చాలదూ! పలుగురూ చూడాలా?"

ఇంత అందంగా వున్న నిన్నూ, నీ ప్రక్కన నన్నూ చూసి పలుగురూ ఈర్ష్య పడాలి."

"చాలేస్తూ!" మామూలుగా అనిపి లోలోపల ఆ భావన నీరజకెంతో ఆనందం కలిగించింది.

నవ్వుతూ తుళ్ళుతూ కబుర్లు చెప్పుకొంటూ సినిమాలకు వెళ్ళే దంపతులను చూసినప్పుడల్లా ఎంత అణచుకున్నా మనసులో ఏమూలో ఈర్ష్య బుసకొట్టి వుండలా వలిపేది! ఈరోజు తనే మరొకరు ఈర్ష్యపడే దశలోకి చేరుకోగలిగింది,

రోడ్డుమీద నడుస్తున్న తనను పలుగురూ చూడటం గమనించింది నీరజ. వాళ్ళంతా తనను ఈర్ష్యగా చూస్తున్నారా విడూరంగా చూస్తున్నారా, అనే ఆలోచన వచ్చినా అణచుకొని సంతృప్తినే నింపుకొంది మనసులో.

"సినిమా హాలు దగ్గిర టిక్కెట్లు కొనడానికి జేబులో చెయ్యిపెట్టిన శంకర్ చేతికి తన పర్సు అందించింది నీరజ.

"ఎందుకూ" అన్నాడు మొహమాటంగా శంకర్....

"పరవాలేదు! ఉండనియ్యి నీదీ నాదీ ఏమిటి!" బలవంతంగా అతని చేతిలో పర్సు నొక్కుతూ అంది.

ఇంక ఎక్కువగా మొహమాట పడలేదు శంకర్.

సినిమా జరుగుతున్నంతసేపూ శంకర్ నీరజ భుజంమీదుగా చెయ్యివేసి చెవులో ఏదో అల్లరిగా మాట్లాడి నవ్విస్తోనే వున్నాడు–మధ్యలో ఒకసారి నీరజ కాలుమీద కాలువేసి నీరజ కంగారు

(మిగతా 261 పేజీలో)


## Sujata Fertilizers Depot.,

Dealers in : FERTILIZERS, PESTICIDES & CEMENT

***Station Road :: WARANGAL-2*** **(A.P)**

సుజాత ఎరువుల డిపో

స్టేషన్‌రోడ్ :: వరంగల్-2

ఫోన్ : 514

విజయ ఏజన్సీస్

జయప్రకాశ్ నారాయణ్ రోడ్, వరంగల్

అన్నిరకముల ఎరువులు, తెగుళ్ళ మందులు లభించును.

Phone : 743

**Deva Madhusudhan,**
**Juluru Markandeyulu**

Adthi & Commission Merchants,
*Grain Market, WARANGAL*

దేవా మధుసూదన్, జూలూరు మార్కండేయులు

అడ్తి అండ్ కమీషన్ మర్చంట్స్, గ్రేన్‌మార్కెట్, వరంగల్

# మారుతోన్న సమాజంలో క్రొత్త కోణం

( 16 వ పేజీ తరువాయి

వదేలే వలే వెనక్కి తీసుకుని "సారీ" అన్నాడు.

సినిమా ఒక్కముక్క అర్ధంకాక పోయినా పూర్తికాగానే "బాగుంది" అంది నీరజ.

"నాకు తెలుసు బాగుంటుందని. ఇంతకూ సినిమా పేరేమిటి?"

అల్లరిగా నవ్వాడు శంకర్.

తనూ నవ్వేసింది. నీరజ–

నిజంగానే బాగుంది చాలా చాలా బాగుంది. ఇదివరకు ఎన్నిసార్లు సినిమాలకు వెళ్ళలేదు, ఇంత హాయిగా ఎప్పుడైనా వుందా?

ఇద్దరూ రిజిష్టర్ మారేజ్ చేసుకుని తర్వాత పార్టీ ఇయ్యటానికే నిర్ణయించుకున్నారు.

నీరజకు రెక్కలు కట్టుకుని ఏదో ఆనందమయ లోకంలోకి తేలిపోతున్నట్టుగా వుంది. ఆవిడ మనసంతా శంకర్‌తో నిండిపోయింది. ఏ పని చేస్తున్నా శంకర్ ఆలోచనే.

ఒక కొత్తచీర కొంటే "ఇది శంకర్‌కు నచ్చుతుందా?" అని–

ఇంటికొక కొత్త అలంకరణ చేరిస్తే 'ఇది శంకర్‌కి మెచ్చుతుందా?' అని

శంకర్‌ను చూడగానే అపూర్వమైన ఆనందంతో ఆమె ముఖం వెలిగిపోయేది–

ఆ ముఖంలోకి చూసి నవ్వేవాడు శంకర్.

ఆ రోజు నీరజకు బజార్లో అందమైన రాధాకృష్ణుల విగ్రహం కనిపించింది. ఆ విగ్రహంలో రాధముఖంలో కనిపించే ఆరాధనా భావం నీరజను ఎంతగానో ఆకర్షించింది వెంటనే ఆ గ్రహం కొంది. ఆశిల్పాన్ని ఎంతగానో మెచ్చుకొంది.

ఆ విగ్రహాన్ని శంకర్‌కు చూపించి ఆరాధ ఆరాధనలాంటిదే తన ఆరాధనని చెప్పాలనిపించింది.

శంకర్ సాయంత్రంకాని రాడు. ఆ రోజు తను ఆఫీస్‌కు సెలవు పెట్టినట్లు అతనికి తెలియదు.

ఎందుకో ఆ విగ్రహం అప్పటికప్పుడు అతనికి చూపించాలనిపించింది. అంతవరకూ అతను తన ఇంటికి రావటమే తప్ప తను అతని దగ్గరకు వెళ్ళలేదు. ఒకసారి వెళితే?

తలవని తలంపుగా తనను చూసి ఆశ్చర్యపోతాడు? మరెంత ఆనందిస్తాడు?

ఆశ్చర్యంతో పైకి లేచే అతని కనుబొమలు, ఆ కళ్ళలో నవ్వు, అదంతా ఊహించుకొని నవ్వుకొంది.

*With best compliments from*

Grams : 'SCREWMANS' Phone: 36-340

M/s. SCREWMANS
M/s. SCKRIVETS

Manufacturers of

Wood Screws,
Machine Screws
and
Wire Nails

Aluminium Rivets,
Tinmen Rivets
and
Allied Products

INDUSTRIAL ESTATE
VIJAYAWADA-7

రాధాకృష్ణుల విగ్రహంతీసుకుని అరాధనతో కృష్ణుణ్ని చూసే రాధనుమరొక్కమారు ప్రశాంతంగా చూసి శంకర్ ఇంటికి బయలుదేరింది.

లోపలినుంచి ఏవో మాటలు వినపడటంతో ఆ మాటలమధ్య తనపేరు రావటంతో గుమ్మంలో ఆగిపోయింది నీరజ.

"ఏం చూసి చేసుకుంటున్నావురా, ఆ నీరజను?"

"ఆ ఆఫీసర్ హోదాను చూసి! అంతకన్న ఏం చూడాలి? చూసినా ఏం కనిపిస్తుంది?"

"ఎంతయినా అన్నీవుంది...."

"అన్నీవుంది? ఏముంటే ఏం లాభం ఉద్యోగం లేకపోయాక? బి ఏ పాసయి పదేళ్ళయింది. ఉద్యోగం దొరకలేదు. ఎన్నిరోజులు ఉపవాసమున్నానో నీకేం తెలుసు?"

"ఏదో కాకాపట్టి ఉద్యోగంసంపాదించాలి కానిఏకంగా పెళ్ళి చేసుకుంటారా?"

"అదీవప్రయత్నించాను। మొండిఘటం లొంగిరాందే? ఎలాగైనా పెళ్ళి చేసుకుని సిరపడాలని ఆశగాఉంది పాపం। అందుకని కన్యామణిలా వేషాలేస్తోంది."

"పోనీలే। అప్పు అనాఘ్రాణిత పుష్పాన్ని పొందుతున్నావన్నమాట।"

"నీ మొహం వదిలినపువ్వుకుఅఘ్రాణితమూ, అనాఘ్రాణితమూ ఏమిటోయ్ ఈమధ్య ఆవిడ వేషాలుచూడు। నల్లగా వేసినరంగులోంచి తెల్లగా మెరిసేవెంట్రుకలూ నైలాన్‌చీరల్లోంచి నల్లగా ముడతలుపోటూ పగటివేషాల్లో భామవేషం వేసే కోజ్జాగాడు గుర్తొస్తున్నాడు."

పకపక నవ్వులు.

"ఇంతకీ ఎంత నయమంటావ్?"

"నలభై అంటుంది. మరో అయిదు వేసుకోవచ్చు యాభై ఏళ్ళవాడిలా కనిపిస్తుంది."

"అలాంటిదాన్ని గుదిబండలా కట్టుకుంటావా?"

"ప్రస్తుతానికి తప్పదు। దాన్నికాకాపట్టుకుని కాస్తకాలూ చెయ్యీ కూడదీసుకున్నాక నా దారినేను చూసుకుంటాను"

ధన్ మని చప్పుడయింది.

తలుపుతెరిచాడు శంకర్-

మొకట క్రిందపడి ముక్కలయిన రాధాకృష్ణుల విగ్రహాన్ని చూశాడు

ఆ తరువాత చేతులో ముంగి పృకుని పారిపోతున్నట్లు తిరిగొస్తున్న నీరజను చూశాడు ★

Tel Add : SURECROPS Phone : 786-7329

*With best compliments from :*

# Food & Allied Products (New)

Manufacturers of

**CATTLE FEEDS, FORMULATIONS OF INCECTICIDES,**
**Steatite, Berites, Redoxide, Ores and**
**Other MiNeral Powders.**

**Unit - c, 9 & 10 Twin Unit, Industrial Estate,**
**VIJAYAWADA-7.**